## ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయంపై మొగ్గు చూపాలి

లక్కిరెడ్డిపల్లి జూన్ 05, ప్రభాతవార్త



ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయంపై ముగ్గు చూపాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి చంద్రనాయక్ పేర్కొన్నారు గురువారం మద్దిరేవుల గ్రామంలోని శివమ్మ పొలంలో ప్రకృతి వ్యవసాయంపై ఆచరణాత్మక ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ మొదలైందని ప్రతి రైతు ప్రకృతి మన చుట్టూ దొరికే వ్యవసాయ ఎరువులను పొలాలకు ఉపయోగించాలన్నారు. చెరువు మట్టి ఆవు బర్రెల పేడ తో తయారుచేసిన ప్రకృతి ఎరువలను పొలాలకు ఉపయోగించాలన్నారు. రాష్ట్ర సీనియర్ టిమాటిక్ లీడ్ అధికారి చంద్రశేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం 50 తెచ్చామని ప్రతి రైతుకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం తోనే పంటలు సాగు చేస్తే దిగుబడులతోపాటు పంట ఆరోగ్యకరంగా ఉంటుందన్నారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రవీంద్రబాబు మాట్లాడుతూ మామిడిలో పంట కోసిన తర్వాత పనికిరాని కొమ్మలను తీసివేసి పొలాన్ని దుక్కులు చేసి చెట్టుకు మంచి ప్రకృతి ఎరువలను ఉపయోగిస్తే మంచి దిగుబడులు పొందవచ్చు అన్నారు ఆరు నెలల పాటు మామిడి చెట్లకు మంచి ఎరువులు, వాడాలన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా మాస్టర్ ట్రైనర్స్ నేచురల్ ఫార్మింగ్ యాక్టివికేట్స్ , మండల వ్యవసాయ అధికారి రమేష్ బాబురావు ప్రకృతి వ్యవసాయ అధికారులు సరస్వతి పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో త్రాగునీటి సేవలు

చిట్వేలి, జూన్ 5, ప్రభాతవార్త:



చిట్వేలి ఎన్టీఆర్ సేవా ట్రస్టు ద్వారా యువత పలు సేవలను చేపట్టడం అభినందనీయమని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు అన్నారు. గురువారం ఎన్టీఆర్ విగ్రహం వద్ద, ప్రభుత్వ పిహెచ్సి నందు ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి ఏర్పాటుచేసిన త్రాగునీటి కూలింగ్ ప్లాంట్లను కూటమి నాయకులతో కలిసి ప్రారంభించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ కమిటీ చైర్మన్ కాకర్ల నాగార్జున, సభ్యులు బాలు రెడ్డయ్య, కాకర్ల కోటేశ్వరరావు, తుంగ దినేష్, బుంగటావుల నకుల్,తుంగా వెంకట మధు లను అభినందించారు. తదుపరి ఎన్టీఆర్ ట్రస్ట్ తిరుపతి వారి ఆధ్వర్యంలో 60 మంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్వో మోహన్ కృష్ణ, ఎంపీడీవో మోహన్, జిల్లా బిజెపి అధ్యక్షులు సాయి లోకేష్ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్ రాష్ట్ర ఖాదీ బోర్డు చైర్మన్ కేకే చౌదరి ప్రముఖ పారిశ్రామికవేత్త మాచినేని విశ్వేశ్వర రావు, మాజీ ఉపఎంపిపి. కట్టా గుండయ్య నాయుడు, స్థానిక కూటమి నాయకులు కాకర్ల లారీ సుబ్బారాయుడు, బాలు రామాంజనేయులు, లాయర్ బాలాజీ, దుగ్గిన వెంకటయ్య, మద్దిన చంద్రమోహన్, సిద్ధారెడ్డి పల్లి శంకరయ్య యాదవ్, గుండయ్య యాదవ్, మన్నూరు సుదీర్ రెడ్డి,గూడూరు నాగరాజు, వెంకటేశ్వర రాజు, కట్టా లోకేష్, సింగన హరి,తిరుమల రెడ్డి, స్థానిక గ్రామ పెద్ద చౌడవరం భాస్కర్ రెడ్డి, కొండపనేని సురేందర్, కట్టా హరికృష్ణ, కస్తూరి శ్రీధర్, పెరుగు వెంకట సుబ్బయ్య, నంద్యాల ధనంజయ,తదితరులు పాల్గున్నారు.

## మొక్కలు నాటిన అధికారులు

రాజుపాళెం,జూన్05,ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని మండల కార్యాలయాల సముదాయం ఆవరణలో గరువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురష్కరించుకొని ఉపాధిహామి పథకం ద్వారా ఇన్చార్జ్ ఎంపిడిఓ సూర్యనారాయణరెడ్డి,డిప్యూటి తాసిల్దార్ మనోహర్‌రెడ్డి, టిడిపి నాయకులు వెంకటసుబ్బారెడ్డి ఏపిఓ వసంతకుమర్ పలు మొక్కలను నాటారు. ఉపాధి కూలీలతో కలిసి అధికారులు చెట్లను పెంచదాం పర్యావరణంను రక్షించుదాం అని ప్రతిజ్ఞ చేశారు. ఈకార్యక్రమంలో ఎఇ కరుణ,ఆర్ఐ హుసేన్‌రెడ్డి రెవెన్యూ,మండల పరిషత్, ఉపాధిహామి,వ్యవసాయశాఖ సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## రైతులకు సలహాలు

రాజుపాళెం,జూన్05,ప్రభాతవార్త.



మండల పరిధిలోని పలు గ్రామాలలో గురవారం వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయశాఖ అధికారి శివరామక్రిష్ణారెడ్డి రైతులతో నిర్వహించిన సమావేశాలలో కృషివిజ్ఞాన కేంద్రం వనిపెంట,కడప ఊటుకూరు కేంద్రాలనుండి వచ్చిన పలువురు శాస్త్రవేత్తలు,ప్రొద్దుటూరు పశువైద్యకళాశాల డాక్టర్లు రైతులకు సాగుచేయు వివిధరకాల పంటలసాగు మెలుకవలు,భూసారపరీక్షల ఆవశ్యకత, పరుగు మందులు, ఎరువులు వాడకంపైన పశుపోషణపైన సూచనలు,సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు బాలక్రిష్ణ, సుబ్బరాయుడు, శ్యాంప్రసాద్, ఉమాకాంత్, బాగవతప్రియ,ఫృధ్వీధర్‌రెడ్డి,పశువైద్యాధికారి పిరోజ్‌హుసేన్‌లతోపాటు పలువురు అధికారులు పాల్గోని రైతులకు సలహాలు సూచనలు అందించారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

వేంపల్లి: జూన్ 05 (ప్రభాత వార్త):



ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో బీజేపీ నాయకులు మొక్కలు నాటారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరి ప్రసాద్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటలని చెప్పారు. ఈ కార్యక్రమం లో బీజేపీ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కె రామచంద్ర రెడ్డి, లక్షిరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షురాలు పి సుస్మా, మండల శాఖ అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, రంగారెడ్డి, ప్రసాద్ రెడ్డి, వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షులు దొంతు సుమన్, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సునీల్ జనసేన నాయకులు డాక్టర్ హరీష్ జీవీ రమణ, శోక్కం మల్లికార్జున ఎస్సి మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముద్ది శివకృష్ణ, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు ఎర్రబోయిన రవియాదవ్ ప్రసాద్ వెంకటేష్ చరణ్ ఆసుపత్రిసిబ్బంది పాల్గొన్నారు.

## ఏనుగుల దాడి నుండి ప్రజలను కాపాడండి

వేంపల్లి: జూన్ 05 (ప్రభాత వార్త);



ఏనుగుల దాడి నుండి ప్రజలను కాపాడాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ ఎన్ తులసి రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గురువారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇటీవలి కాలంలో రాష్ట్రంలో ఏనుగుల భీభత్సం ఎక్కువైందని, అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని, పంట నష్టం ఎక్కువగా జరుగుతోందని ఆవేదన వెలిబుచ్చారు. ఆహారం,నీటి కొరత తదితర కారణాల వల్ల అడవులలో వుండాల్సిన ఏనుగులు సమీపం లోని గ్రామాల్లోకి రావడం, పంటలు ధ్వంసం చేయడం, మనుషులను చంపడం ఎక్కువైందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర,వికసిత ఆంధ్ర డైలాగులు మాని ఏనుగుల దాడి నుండి ప్రజలను కాపాడాలని తులసి రెడ్డి డిమాండ్ చేశారు.

## ప్రతిభా పురస్కారాలు ప్రదానం

కలికిరి, జూన్ 5, ప్రభాతవార్త:

మండలంలో గతంలో జరిగిన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన 6 మంది విద్యార్థులకు అబ్దుల్ కలాం ప్రతిభా పురస్కార అవార్డులు ప్రకటిస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంఈవో కరీముల్లా తెలిపారు. అక్షర పాఠశాలకు చెందిన జీవన్ కుమార్, కలికిరి ఇండియన్ పబ్లిక్ స్కూలు విద్యార్థి గోవర్ధన్‌రెడ్డి, మహాత్మ జ్యోతిరావు పూలే బాలికల పాఠశాల విద్యార్థి లక్ష్మిప్రియ, దివ్య, శిరీష, కలికిరి ప్రభుత్వ పాఠశాల విద్యార్థి శ్రావణిలకు ప్రతిభా పురస్కారాలు అందించి ఒక్కొక్కరికి రూ.20వేలు అందించనున్నట్లు ఎంఈవో పేర్కొన్నారు.

## బక్రీద్‌ను ప్రశాంతంగా జరుపుకోవాలి

వేంపల్లి : జూన్ 05 (ప్రభాత వార్త):

బక్రీద్ పండుగ ను ప్రశాంతంగా జరుపుకోవాలని వేంపల్లి సీఐ నరసింహులు పేర్కొన్నారు. గురువారం స్థానిక పోలీస్ స్టేషన్ ముస్లిం మత పెద్దలతో పీస్ కమిటీ సమావేశం నిర్వహించారు. బక్రీద్ పండుగ నిర్వహించే సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని సీఐ పలు సూచనలు తెలియజేశారు. ఎస్ ఐ తిరుపాల్ నాయక్, రంగారావు లు మాట్లాడుతూ రాత్రి వేళల్లో చిన్న పిల్లలు అవగాహన లేకుండా రోడ్ల పైన తిరగడం చేస్తున్నారని ఈ విషయం లో తల్లిదండ్రులు దృష్టి సారించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేంపల్లె ఎస్ ఐ లు రంగారావు, తిరుపాల్ నాయక్, నాయకులు కొత్తూరు రెడ్డయ్య , సుష్మా, గాలి హరిప్రసాద్, మణి గోపాల్ రెడ్డి, హరీష్, ముత్యాల ఆంజనేయులు, లక్ష్మి రెడ్డి, రవి యాదవ్, అబ్దుల్ కుల పెద్దలు పాల్గొన్నారు.

## కోలాటానికి 15000 ఆర్ధిక సహాయం

సిద్ధవటం జూన్ 5 ప్రభాతవార్త



మండలం మాధవరం1 గ్రామ పంచాయతీ యస్.కె.ఆర్ నగర్ హరిజనవాడలో వెలసిన శ్రీ అంకాలమ్మ తల్లి తిరునాల సందర్భంగా మహిళలు కోలాటం భజన కార్యక్రమం ఏర్పాటు చెయ్యగా ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర పంచాయతీ రాజ్ ఆర్గనేజింగ్ సెక్రటరీ కుప్పాల వెంకటసుబ్బయ్య 15000 ఆర్ధికసహాయం పంపించగా ఈ మెత్తాన్ని దేరంగుల శ్రీకాంత్ అవ్వారు రవిశంకర్ చేతుల మీదుగా కాలనీలోని మహిళలకు అందచేశారు. ఈ సందర్భంగా కోలాటం వేసే మహిళలు మాట్లాడుతూ కుప్పాల వెంకట సుబ్బయ్య అన్న పేదలకు సహాయం చేయటంలో ఎప్పుడూ ముందంజలో ఉంటారని సాంస్కృతిక కార్యక్రమానికి సహకరించాలని అడగగానే నేనున్నానంటూ 15000 వేలు పంపించారని ఈ సందర్భంగా ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లారీ డీ వీఆర్వో మృతి

కమలాపురం జూన్ 05 ప్రభాతవర్త

మండలం పరిధిలో రామచంద్రపురం సమీపాన కడప తాడిపత్రి జాతీయ రహదారిలో గురువారం జరిగిన ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. స్థానికుల వివరాల ప్రకారం చదిపిరాళ్ళ సచివాలయంలో ఇంచార్జ్ వీఆర్వో గా విధులు నిర్వహిస్తున్న ఈశ్వరయ్య కమలాపురం వైపుకు ద్విచక్ర వాహనంలో వస్తుండగా వెనక భాగాన లారీ ఢీకొనడంతో వీఆర్వో ఈశ్వరయ్య తలకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కమలాపురం ప్రభుత్వ హాస్పిటల్‌కు తరలించగా అప్పటికే మృతి చెందినట్లు ప్రభుత్వ వైద్యులు నిర్ధారించారు. ద్విచక్ర వాహనాన్ని నడుపుతున్న డీలర్ నాని స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం కడప రిమ్స్‌కు తరలించారు.

## పుస్తకాల పేరుతో వ్యాపారం

ఎడ్యుకేషన్ జూన్ 5 ప్రభాతవార్త :

విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే కాట్ బుకింగ్ పేరుతో వేల రూపాయలు వసూలు చేస్తున్న కార్పొరేట్ విద్యా విద్యాసంస్థలను గురువారం కడప నగరంలోని చైతన్య విద్యాసంస్థలను అడ్డుకున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరపోగు రవి. విద్యార్థులను,విద్యార్థుల తల్లిదండ్రుల పైన బారం మోపి వేల,లక్షల రూపాయలు దోచుకుంటున్నారని ఒక జిల్లాలోనే కాకుండా తెలుగు రాష్ట్రాల్లో పుస్తకాల పేరుతోనే కోట్ల రూపాయలు దోపిడీ చేస్తూ, అధికంగా ఫీజులు తీసుకుంటూ ఎంతోమంది విద్యార్థుల ప్రాణాలను కూడా ప్రాణాలను బలి తీసుకుంటున్నారు. అయినప్పటికీ కూడా రాష్ట్ర మరియు జిల్లా విద్యాశాఖ అధికారులు మాత్రం ఏ మాత్రం వారిపై చర్యలు తీసుకోవడం రహస్యం ఏమిటో అని వారన్నారు. ఇప్పటికైనా కూడా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి జిల్లాలోని అన్ని ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళనలో చేపడతామని వారి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు అభినయ్, కడప నగర్ కార్యదర్శి మోహన్, నగర నాయకులు అఖిలేష్, ధన తదితరులు పాల్గొన్నారు.

## పీలేరులో ఆర్డీఓ ఆకస్మిక తనిఖీలు

పీలేరు జూన్ 5 ప్రభాతవార్త :



స్థల పరిశీలన చేస్తున్న ఆర్డీవో

పట్టణంలోని సినిమా థియేటర్, ప్రభుత్వ భూములను రాయచోటి ఆర్డిఓ శ్రీనివాస్ పీలేరు మండలంలో పలుచోట్ల ఆకస్మిక తనిఖీలు చేశారు. గురువారం మండలంలోని గుడరేవుపల్లిలో జరుగుతున్న రీసర్వే పనులను పరిశీలించారు. అలాగే స్థానిక తిరుపతి రోడ్డులో ఏపీ టూరిజం శాఖ నిర్మాణాల కోసం స్థల పరిశీలన చేశారు. అదేవిధంగా పట్టణంలోని జివిసిఎస్ఆర్ సినిమా థియేటర్ లో సౌకర్యాలపై ఆకస్మిక తనిఖీ చేసి సంతృప్తిని వ్యక్తం చేశారు. చివరిగా ఆర్ఓబి నిర్మాణ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని మదనపల్లి మార్గంలో ఉన్న రైల్వే గేటు వద్ద రోడ్డు విస్తరణ పనులకు సంబంధించిన సమస్యలను పరిశీలించి తగిన ఆదేశాలను జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పీలేరు తహశీల్దారు భీమేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం

రాయచోటి జూన్04 ప్రభాతవార్త



అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం మరియు ప్రాముఖ్యతపై ఎన్ఎస్ఎస్ విభాగపు ఆధ్వర్యంలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ సంవత్సరం పర్యావరణ దినోత్సవ థీమ్ – " ప్లాస్టిక్ నిషేధిద్దాం " నేపథ్యంలో ప్లాస్టిక్ రహిత పర్యావరణ నిర్మాణంపై అవగాహన పెంచే దిశగా పలు సూచనలు చేశారు. పర్యావరణ పరిరక్షణ అనేది నేటి తరానికి మాత్రమే కాదు, భవిష్యత్ తరాలకూ మన బాధ్యత. ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్క నాటి దానికి నీరందించడం ద్వారా ప్రకృతికి కృతజ్ఞత తెలిపినవారవుతాం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. బాలాజీ వైస్ ప్రిన్సిపల్ వి. వెంకటరమణ ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కే. రెడ్డయ్య వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ సభ్యులు పాల్గొన్నారు.

## పొలతల దేవస్థానం నందు వన మహోత్సవం

పెండ్లిమర్రి, జూన్ 5, ప్రభాతవార్త:

గంగనపల్లి పంచాయతీ పొలతల క్షేత్రంలో గురువారం ప్రిన్సిపల్ సెక్రటరీ, దేవాదాయశాఖ కమిషనర్ మరియు కడప జిల్లా కలెక్టరు ఆదేశాల మేరకు శ్రీ మల్లేశ్వర స్వామి దేవస్థానం నందు వన మహోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా దేవస్థానం పరిసర ప్రాంతంలో మామిడి చెట్లను నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం పెండ్లిమర్రి మండల అభివృద్ధి అధికారి జగన్‌మోహన్‌రెడ్డి, ఉపాధి హామీ పథకం ఏపీవో పొలతల దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎం.కృష్ణా నాయక్, టీడీపీ నాయకులు శిరిగిరెడ్డి రాజారెడ్డి, ఆలయం అర్చకులు, సిబ్బంది, భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఉద్యానవనశాఖాధికారులకు క్షేత్రస్థాయి శిక్షణ

పెండ్లిమర్రి, జూన్ 5, ప్రభాతవార్త:



జూన్ 4న ప్రారంభమైన జిల్లా స్థాయి శిక్షకుల శిక్షణ కార్యక్రమం (టీఓటీ) 2వ రోజు పెండ్లిమర్రి మండలంలోని చెన్నంరాజుపల్లి గ్రామంలో ఫీల్డ్ విజిట్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్శనలో జిల్లా వ్యవసాయశాఖ సంచాలకులు, హార్టికల్చర్ అధికారులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు. రైతు గంగిరెడ్డి పొలంలో ఏర్పాటు చేసిన ఏ గ్రేడ్ ప్రకృతి వ్యవసాయ మోడల్ ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ ఫీల్డ్, ఏటీఎం మోడల్ విత్తన కార్యక్రమాలను అధికారులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ ప్రదర్శనల ద్వారా అధికారులు తగిన అవగాహన పొందడంతో తమ నియోజకవర్గాల్లోని రైతు సేవా కేంద్రం ఇన్‌ఛార్జిలకు శిక్షణ ఇవ్వగలిగే స్థాయికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా హార్టికల్చర్ అధికారి సుభాషిణి, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ప్రవీణ్‌కుమార్, అదనపు డీపీఎం వసంతకుమారి, థీమాటిక్ లీడ్ సురేష్‌బాబు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం

కలికిరి, జూన్ 5, ప్రభాతవార్త:

కలికిరి మండలంలోని 14 గ్రామ పంచాయతీల్లో గురువారం ప్రపంచ పర్యావరణ పరిరక్షణ దినోత్సవం ఎంపీడీవో భానుమూర్తిరావు, ఈవోఆర్డీ మహ్మద్ రియాజుద్దీన్, తహసీల్దార్ మహేశ్వరీభాయ్ పర్యవేక్షణలో కార్యక్రమం విజయవంతమైంది. రాష్ట్ర ప్రభుత్వం కోటి మొక్కలు నాటాలని ఆదేశించడం జరిగింది. ఆ కార్యక్రమంలో భాగంగా పత్తేగడ పంచాయతీ ఐటీబీపీ కార్యాలయం ఆవరణలో ఎంపీడీవో భానుమూర్తిరావు, ఉపాధి హామీ పథకం ఏపీవో మంజుల ఆధ్వర్యంలో 2700 మొక్కలు నాటడం జరిగింది. మర్రికుంటపల్లె పంచాయతీలో స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, తహసీల్దార్ మహేశ్వరీభాయ్, 14 గ్రామ పంచాయతీల్లో అధికారులు ఆయా పంచాయతీ అధికారులతో మొక్కలు నాటించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం దేవసేన సచివాలయ సిబ్బంది, ఇంజినీరింగ్ అసిస్టెంట్లు, వెటర్నరీ అసిస్టెంట్లు, హార్టికల్చర్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## చదరంగం పోటీలలో విద్యార్థులకు బహుమతులు

బద్వేలు అర్బన్ ,జూన్ 5 ప్రభాతవార్త

పట్టణంలోని పోరుమామిళ్ల రోడ్డులో గల శ్రీ సరస్వతి శిశు మందిరం నందు జరిగిన అండర్ 15 చెస్ కాంపిటీషన్ పోటీలను నిర్వహించారు. ఇప్పటిలలో మొత్తం 30 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో మొదటి బహుమతి: డి. చైతన్యకు, రెండవ బహుమతి: జే .సందీప్త, మూడవ బహుమతి:పీ.అర్జున్ నాలుగవ బహుమతి: జిటిఎస్ ఆరాధ్యలు ఎంపికయ్యారు. శ్రీసరస్వతి శిశు మందిరం గౌరవ అధ్యక్షులు రామకోటి రాజు, మరియు సుభాష్, మరియు బోలా నారాయణ, మరియు పెద్ది సుధాకర్, మరియు పత్తి పుష్పలత, ప్రధానో పాధ్యాయులు శ్రీనివాసుల ఆధ్వర్యంలో ఈ పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డాక్టర్ క్రాంతి, సతీష్ రెడ్డి, భూమి రెడ్డి వెంకటేష్, ఆవుల కృష్ణ కిషోర్, ఎర్రం రెడ్డి, వల్లం కొండు వెంకటరమణా, పబ్బతి శేఖర్, పబ్బతి సత్యం, పూనిపర్తి అనిల్, గురు, నరసింహ గౌనిపురం శివ, ప్రసాద్, సానకట్ల అశోక్ మరియు ఇరగబోయిన చంద్ర తదితరులు పాల్గొని బహుమతులు అందించారు

## షేర్ చేయడం, లైక్ చేయడం వేర్వేరు

(అలహాబాద్ హైకోర్టు కీలక తీర్పు)

బద్వేలు లీగల్, జూన్ 05 ప్రభాతవార్త :

సోషల్ మీడియాలో షేర్ చేయడం వేరని, లైక్ చేయడం వేరని అలహాబాద్ హైకోర్టు ధర్మాసనం కీలక తీర్పును వెలువరించింది. రాష్ట్రపతికి మెమొరాండం అందజేయడానికి సంబంధించిన నిరసన ర్యాలీని గురించి ప్రస్తావిస్తూ ఓ వ్యక్తి సోషల్ మీడియాలో ఓ పోస్టు పెట్టాడు. దీనిని ఆగ్రాకు చెందిన ఓ వ్యక్తి లైక్ చేశాడు. ఈ క్రమంలో లైక్ చేసిన వ్యక్తి చర్యలు శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ఉన్నాయని ఆరోపిస్తూ భారత శిక్షాస్మృతి ఐటి చట్టంలోని సెక్షన్-67 క్రింద కేసును నమోదు చేశారు. అయితే పోలీసులు తనపై నమోదు చేసిన కేసును కొట్టివేయాలని కోరుతూ లైక్ చేసిన వ్యక్తి అలహాబాద్ హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశాడు. ఈ పిటీషన్‌పై విచారణ చేపట్టిన ధర్మాసనం ఈ కేసులో పిటీషన్‌దారుడు చట్ట విరుద్ధమైన సమావేశానికి సంబంధించిన ఓ వ్యక్తి పెట్టిన పోస్టును లైక్ చేశాడనే ఆరోపణలు ఎదుర్కొంటున్నాడని పేర్కొంటూ సోషల్ మీడియాలో ఒక పోస్టును షేర్ చేయడం, రీట్వీట్ చేయడం లాంటివి చేసినపుడు ప్రసారం చేయబడిందని చెప్పవచ్చని, కానీ లైక్ చేయడం అంటే ఆ పోస్టును ప్రచురించడం లేదా ప్రసారం చేయడం లాంటిది కాదని ధర్మాసనం తెలిపింది. ఐటి చట్టం-2008 లోని సెక్షన్-67 అనేది అశ్లీల, అసభ్య, అభ్యంతరకర సమాచారాన్ని, దృశ్యాలను షేర్ చేయడానికి నేరంగా పరిగణించేందుకు ఉపయోగించాలని రెచ్చగొట్టే విషయాలకు ఉపయోగించరాదని ధర్మాసనం వెల్లడిస్తూ లైక్ చేసిన వ్యక్తి పై పోలీసులు పెట్టిన కేసును ఈ సందర్భంగా తే.17-4-2025 దీన కొట్టివేసింది. (ఇమ్రాన్ ఖాన్ ఎదిరి స్టేట్ ఆఫ్ ఉత్తర ప్రదేశ్ అండ్ అదర్స్, క్రిమినల్ కేసు నెం.2961/2022 అరైజింగ్ ఔట్ ఆఫ్ కేస్ క్రైం నెం.53 ఆఫ్ 2019 అండర్ సెక్షన్స్-147, 148, 149 ఐపిసి మరియు ఐటి సెక్షన్-67 అండ్ ఎల్స్)

## శాంతి సామరస్యాలతో జరుపుకోవాలి

ప్రొద్దుటూరు క్రైం, జూన్ 5, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు సబ్ డివిజన్ పరిధిలోని ముస్లిం సోదరులు బక్రీద్ పండగను ప్రశాంత వాతావరణంలో, శాంతి సామరస్యాలతో జరుపుకోవాలని ప్రొద్దుటూరు డీఎస్పీ పి.భావన పేర్కొన్నారు. పండగ సందర్భంగా వివాదాలకు తావు లేకుండా ఉండాలన్నారు. మాంస వ్యర్థాలను రోడ్లపై, వీధుల్లో వేయకుండా ఊరికి దూరంగా వేయాలని పారిశుద్ధ్యాన్ని పాటించాలన్నారు. ఎలాంటి రెచ్చగొట్టే ప్రకటనలు, ప్రసంగాలు చేయరాదన్నారు. ఆవుల అక్రమ రవాణా నిరోధించుటకు చెక్ పోస్టులు, శాంతిభద్రతలు పర్యవేక్షణకు ప్రొద్దుటూరు ప్రాంతంలో పికెట్లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పండగ రోజు ట్రాఫిక్ ఆంక్షలను పాటించి ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సహకరించాల్సిందిగా కోరారు. పోలీసుల సూచనలు పాటించి శాంతి భద్రతలు నిర్వహణలో సహకరిస్తూ పండగను శాంతి సహృద్భావ వాతావరణంలో జరుపుకోవాలని కోరారు.

## 1.66కోట్లతో సీసీ రోడ్లు మంజూరు

దువ్వూరు, జూన్ 05, ప్రభాతవార్త:

మండల పరిధిలోని 23గ్రామ పంచాయతీల్లో 1కోటి 6లక్షలతో సిమెంట్ రోడ్లు మంజూరు అయ్యాయని ఏఈ సుబ్రమణ్యం తెలిపారు. మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆదేశాల మేరకు మండలంలో ఎక్కడ అవసరమో అక్కడ సీసీ రోడ్లు వేసేందుకు అంచనాలు తయారు చేయాలని ఆదేశించగా ఆయన ఆదేశాల మేరకు 23గ్రామ పంచాయతీల్లో అవసరమైన చోట్ల సీసీ రోడ్ల ప్రతిపాదనలు పంపగా వాటిని మంజూరు చేశామన్నారు. 2025-26 ఆర్ధిక సంవత్సరానికి గాను ఉపాధి హామీ నిధులతో రోడ్లు మంజూరు చేశామన్నారు. అందులో దువ్వూరుకు 10లక్షలు, కృష్ణంపల్లెకు 5, మదిరేపల్లెకు 4, భీమునిపాడుకు 5, మీర్జఖాన్ పల్లెకు 5లక్షలు ఇతర పంచాయతీలకు కూడ 5లక్షల రూపాయలు చొప్పున ఉపాధి హామీ నిధులు కేటాయించామని తెలిపారు. త్వరలో వీటి పనులను ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు.

## పెద్దసంఖ్యలో మొక్కలను పంపిణీ

రాజుపాళెం,జూన్05,ప్రభాతవార్త.

మండల పరిధిలోని పర్లపాడు గ్రామంలో గురువారం రాజా గ్రీన్‌చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఊరంతా వనం ఆరోగ్యంగా మనం అనే నినాధంతో మండల పరిధిలోని చాలామంది ప్రజలకు ఒక్కోకరికి మూడు మొక్కల చోప్పున పండ్లు,పూల జాతుల మొక్కలను పంపిణీచేశారు.ఈకార్యక్రమం ఒక పండుగగా నిర్వహించారు. ఈ సందర్బంగా నిర్వాహకులు బీరం వెంకటేశ్వరరెడ్డి, చలపతిరెడ్డి, జగదీశ్వరరెడ్డి, భాగ్యమ్మ మాట్లాడుతూ రాజాపౌండేషన్ రాజారెడ్డి జ్ఞాపకార్థం బీరం శ్రీకాంత్‌రెడ్డి సహకారంతో పర్యావరణ పరిరక్షణ కోసం ఇంటింట చెట్టు ఊరంతావనంగా మారితే కాలుష్య నివారణ జరిగి స్వచ్చమైన గాలి ద్వారా మనందరం ఆరోగ్యంగా ఉందామని 17 రకాల పండ్లు,15 రకాల పూలమొక్కలు దాదాపు ఒక్కరోజు 5వేలు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఇలా ప్రతి రోజు కావలసిన వారికి మొక్కలను పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన డిప్యూటి తాసిల్దార్ మనోహర్‌రెడ్డి పాల్గోని మొక్కలను పంపిణీ చేశారు.మొక్కల కోసం పెద్దసంఖ్యలో వచ్చిన ప్రజలకు అన్నదాన కార్యక్రమంను నిర్వహించారు.



## ప్రతి ఒక్కరు విరివిగా మొక్కలు నాటాలి

బద్వేలు అర్బన్, జూన్ 5, ప్రభాతవార్త



పర్యావరణాన్ని పరి రక్షించుకోవడం కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని విశ్రాంత ఉద్యోగులు పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా గురువారం బద్వేల్ పట్టణం విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వన మహోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విరివిగా చెట్లు నాటండి ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణ చట్టం ప్రకారం ప్లాస్టిక్ నిరోధించండి పర్యావరణాన్ని కాపాడండి అంటూ పచ్చని చెట్లకు నీరు పోసి వన మహోత్సవ కార్యక్రమం జయప్రదం చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య ,ఆర్గనైజింగ్ కార్యదర్శి ముండ్లపాటి పిచ్చయ్య, ఉపాధ్యక్షులు ప్రసాద్, చిన్న రాయుడు, లక్ష్మీనరసయ్య, కొప్పు శ్రీరాములు, సుబ్బరాయుడు, శ్రీనివాస్ రెడ్డి, సౌభాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## యువ రైతు ఆత్మహత్య

ఖాజీపేట, జూన్ 05, ప్రభాతవార్త:



మండల పరిధిలోని దుంపలగట్టు గ్రామంలో గురువారం తెల్లవారుజామున రెడ్యం శివలక్ష్మి నారాయణ రెడ్డి ఆత్మహత్య చేసుకొని చనిపోయారు. దీనికి కారణం పోలీసుల వేధింపులే అంటూ మృతుడి భార్య రెడ్యం సుభాషిణి పోలీసులపై ఫిర్యాదు చేసింది. వివరాల్లోకి వెళితే...మృతుడు నారాయణ రెడ్డి మరియు భార్య సుభాషిణీలు జాతీయ రహదారిపైన దుంపలగట్టు గ్రామానికి వెళ్లే దారి వద్ద పూల దుకాణం నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. గత నెల 6వ తేదిన మృతుడు చెముళ్లపల్లి పరిసర ప్రాంతాల్లో పేకాట ఆడుతూ గంజాయి అమ్మకాలు చేస్తున్నారనే కారణంతో మృతునితో పాటు తొమ్మిది మందిపైన ఖాజీపేట సీఐ కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచారు. వారం రోజుల కిందట వారందరూ బెయిల్‌పైన విడుదల అయివచ్చారు. బుధవారం రాత్రి 10:30కు ఇంటి వద్ద నుండి ఎవరికి చెప్పకుండా బయటికి వెళ్లిపోయారని, 12:30 అవుతా ఉన్నా ఇంకా ఇంటికి రాకపోవడంతో భయపడి బంధువులకు తెలియజేసి అందరము కలిసి వెతకగా పుష్పగిరికి పోయే దారి నందు రోడ్డు ప్రక్కన ఉన్న ఒక ట్రాన్స్‌ఫార్మర్‌ను పట్టుకొని ఉన్నాడు, విద్యుత్ ఆపివేయించి వైరు నుండి తప్పించి చూడగా అప్పటికే చనిపోయి ఉన్నారు. నా భర్త మరణానికి ఖాజీపేట సీఐ మరియు ఇతర పోలీసులే కారణమని ఆరోపించి కడప రిమ్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. జరిగిన ఘటనపై సీఐ మోహన్‌ను 'వార్త' వివరణ కోరగా నారాయణ రెడ్డి ఆత్మహత్య చేసుకోవడం బాధాకరం అని, గత నెల మే నెలలో మృతునితో పాటు తొమ్మిది మంది పేకాట ఆడుతూ గంజాయి అమ్మకాలు చేస్తుండగా పట్టుకున్నామని రెవెన్యూ అధికారుల సమక్షంలో ఘటనా స్థలంలో దొరికిన గంజాయి, పేక ముక్కలని రెవెన్యూ అధికారుల సమక్షంలోనే సీజ్ చేసి కోర్టుకి పంపామని నిందితునిగా ఉన్న మృతున్ని తాము కొట్టలేదని చట్ట ప్రకారమే నిందితులపైన చర్యలు తీసుకున్నామని తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

బద్వేల్ అర్బన్, జూన్ 5, ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ వంతు తోడ్పాటు అందించి ప్లాస్టిక్ దూరం పెట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆర్డిఓ చంద్రమోహన్ పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ మరియు వన మహోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం పలువురు మున్సిపల్ సిబ్బందితో కలిసి బద్వేల్ లో పలుచోట్ల మొక్కలను నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటి వాటిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, భావి భారత పౌరులకు ప్రకృతి మనం ఇచ్చే నిజమైన సంపద అని అన్నారు. అందుకే పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మేము సైతం అంటూ ప్లాస్టిక్ వినియోగం తగ్గించే మార్గాలను అన్వేషించి ఆచరణలో పెట్టాలన్నారు. ఇటీవలి కాలంలో అందుబాటులోకి వస్తున్న బయో ప్లాస్టిక్ వస్తువులతోపాటు సంప్రదాయ గుడ్డ సంచులు, జనపనార బ్యాగులు, విస్తళ్లు, తదితర ప్రత్యామ్నాయాలు వాడాలని సూచించారు. చాలా వరకు పట్టణ ప్రాంతాల్లో ఇంటిలో చెత్తను తడి చెత్త, పొడి చెత్తగా వేరు చేసి పారిశుధ్య కార్మికులకు అందిస్తున్నారు. గ్రామస్థాయిలో కూడా ఈ మార్పు రావాలన్నారు. ఇళ్లలో ప్లాస్టిక్ వినియోగం తగ్గించుకోవాలనీ,తప్పని పరిస్థితుల్లో వాడిన ప్లాస్టిక్ వ్యర్థాలను క్రమపద్ధతిలో వేరు చేసి రీసైక్లింగ్కు ప్రోత్సహించాలన్నారు. పిల్లలకు ప్లాస్టిక్ డబ్బాల్లో భోజనం పంపకుండా స్టీల్ బాక్సుల్లో పెట్టడం అలవర్చుకుంటే అటు పిల్లలకీ ఆరోగ్యం, ఇటు పర్యావరణ హితం కూడా, ఇలాంటి సామాజిక అంశాల పట్ల పాఠశాల యాజమాన్యాలు విద్యార్థులకు అవగాహన కల్పించాలని పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి, పర్యావరణ ప్రేమికుడు సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### డిజిపిను కలిసిన పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు

బద్వేలు అర్బన్, జూన్ 5, ప్రభాతవార్త

ఈ రోజు రాష్ట్ర డిజిపి హరీశ్ కుమార్ గుప్తాను , రాష్ట్ర పంచాయతీ రాజ్ కమిషనర్ క్రిష్ణ తేజలను రాష్ట్ర పంచాయతీ రాజ్ ఛాంబర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కొత్తపు ముని రెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వెంకటసుబ్బయ్య కలిసి శుభాకాంక్ష లు తెలియజేసారు. జరిగినది. హరీష్ కుమార్ గుప్తాను రాష్ట్ర ప్రభుత్వం శాశ్విత డిజిపి గా నియమించిన శుభ సందర్భము గా వారు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఇరువురికి తీవ్ర గాయాలు

లక్కిరెడ్డిపల్లి; జూన్05, ప్రభాత వార్త

రాయచోటి వేంపల్లి మార్గమధ్యంలోని నెహ్రూ నగర్ కు వెళ్లే సమీపంలో గురువారం తెల్లవారుజామున ఆటో జీపు డి కొనడంతో జీపులో ప్రయాణిస్తున్న డ్రైవర్తోపాటు మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయని స్థానికులు తెలిపారు. గాయాలైన ఆంజనేయులు తో పాటు జీప్ డ్రైవర్ బాబా అనే ఇరువురిని 108 ద్వారా లక్కిరెడ్డిపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిమిత్తం మెరుగైన వైద్యం కోసం రాయచోటి ప్రైవేట్ హాస్పిటలకు తరలించినట్లు తెలిపారు . యి మేరకు లక్కిరెడ్డిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వైద్య సిబ్బంది తెలిపారు.

## మార్కెట్ యార్డ్ చైర్మన్‌కు పలువురి ప్రశంసలు

పీలేరు జూన్ 5 ప్రభాతవార్త :

పీలేరు పట్టణ నూతనంగా మార్కెట్ కమిటీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన పురం రామ్మూర్తి కు పలువురు ప్రశంసలతో అభినందించారు. గతంలో కంటే భిన్నంగా రైతు మార్కెట్ కమిటీని అభివృద్ధి పథంలో నడిపిస్తూ రైతులకు అన్ని విధాల అండగా ఉంటూ వ్యవస్థలో మార్పులు తీసుకురావాలని, మార్కెట్ కమిటీ కార్యాలయంలో ఆయనకు పలువురు ఉద్యోగ సంఘాలు శాలువాలతో సత్కరించారు.వారు మాట్లాడుతూ గతంలో ఎంతోమంది మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ గా డైరెక్టర్లు గా పదవులు చేపట్టారని కానీ వారితో ఎలాంటి అభివృద్ధి జరగలేదని, తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాను సారం పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు ఇచ్చి పదవులకు న్యాయం చేస్తారని ఇలాంటి వారితో మార్కెట్ కమిటీ అభివృద్ధి నోచుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## దమ్ముంటే రాజీనామా చెయ్



**తంబళ్లపల్లె జూన్ 5 ప్రభాతవార్త :**
నియోజకవర్గాన్ని గత వైకాపా పాలనలో అన్ని రకాలుగా దోచుకుని అడ్డు తగిలిన టిడిపి కార్యకర్తలపై దాడులు, దౌర్జన్యాలు, అక్రమ కేసులతో భయపెట్టి ప్రజల్లో అశాంతి నెలకొల్పి ఇద్దరు మాజీ ఎమ్మెల్యేల కాళ్లు పట్టుకొని అక్రమంగా దొంగ ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యేవి నీకు మాట్లాడే అర్హత లేదని దమ్ముంటే రాజీనామా చేసి ఎన్నికల్లో పోటీ చేయ్ నీ మీద 50 వేల మెజారిటీ కి ఒక్క ఓటు తగ్గినా నా ఆస్తులు రాసిచ్చి నేను తంబళ్లపల్లెను వదిలేస్తానని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డికి తంబళ్లపల్లె టిడిపి ఇన్చార్జ్ దాసరపల్లి జయచంద్ర రెడ్డి ఘాటుగా బహిరంగ సవాల్ విసిరారు. గురువారం మొలకలచెరువు పార్టీ ప్రధాన కార్యాలయంలో 6 మండలాల టిడిపి నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైకాపా నాయకులు చేసిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి ప్రభుత్వ అనుమతితో తంబళ్లపల్లె రావాలని చూస్తే ప్రజలు చీత్కరిస్తే పుంగనూరు, తిరుపతి, సదుం, నుండి గంజాయి బ్యాచ్‌తో మళ్లీ తంబళ్లపల్లెలో అల్లర్లు సృష్టించాలని చూస్తే ఏడాదిగా తంబళ్లపల్లెలో అడుగుపెట్టనీయలేదు. మళ్లీ తంబళ్లపల్లెలో అల్లర్లు చేయాలని చూస్తే అమ్మ చెరువు మిట్ట దాటనీయనని హెచ్చరించారు. తంబళ్లపల్లెలో అశాంతి నెలకొల్పాలని చూస్తే ప్రజలే తరిమి తరిమి కొట్టే పరిస్థితి వస్తుందని ఖబర్దార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తంబళ్లపల్లె సమన్వయకర్త సీడ్ మల్లికార్జున నాయుడు, టిడిపి రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షుడు తులసీదర్ నాయుడు, ఆరు మండలాల పార్టీ క్రియాశీలక నాయకులు, అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, క్లస్టర్ ఇన్చార్జి లు, బూత్ కమిటీ, కేఎస్ఎస్ సభ్యులు, టిడిపి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్లకు బారికేడ్ల వితరణ




**రామపురం జూన్ 5 ప్రభాతవార్త**
పట్టణంలోని పోలీస్ స్టేషన్ కు భారతి సిమెంట్ కంపెనీకి చెందిన భారీ కేట్లను వితరణగా ఎస్ ఐ సుధాకరరెడ్డి గారికి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా భారతి సిమెంట్ కంపెనీ మార్కెటింగ్, మేనేజర్, ప్రతాపరెడ్డి లు గురువారం పోలీస్ స్టేషన్‌లో ఎస్ ఐ నూతనంగా ఏర్పాటు చేసిన భారికెడ్లను వితరణ గావించారు ఈ సందర్భంగా ఎస్ ఐ మాట్లాడుతూ భారతి సిమెంట్ యాజమాన్యం ఈ విధంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో తన వంతుగా బాధ్యతను నిర్వర్తించడం సంతోష దాయకమన్నారు. కార్యక్రమంలో పోలీసులు భారతి సిమెంట్ సిబ్బంది రమణరెడ్డి. శ్రీకాంత్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడే మండల సర్వసభ్య సమావేశం

**రామాపురం జూన్ 05 ప్రభాతవార్త**
మండల అధ్యక్షురాలు గడికోట విజయలక్ష్మి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోనే సభవనంలో శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో జాషువా ప్రకటనలో తెలియజేశారు. ఈ సమావేశంలో జడ్పీటిసి ఎంపిటిసి సభ్యులు సర్పంచులు అన్ని శాఖల మండల స్థాయి అధికారులు సచివాలయ కార్యదర్శులు హాజకాలన్నారు.

## రీజెన్సీ నలంద కళాశాలకు అరుదైన గౌరవం

### ఇద్దరు విద్యార్థులకు ప్రతిభా అవార్డ్

**(అన్నమయ్య ప్రతినిధి ప్రభాతవార్త)**

రాజంపేట రీజెన్సీ నలంద కళాశాలకు అరుదైన గౌరవం లభించింది. రాష్ట్రస్థాయిలో ప్రత్యేక గుర్తింపు కలిగిన ప్రతిభా అవార్డుకు ఈ కళాశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు ఎంపికయ్యారు. 202425 విద్యా సంవత్సరంకు గాను చంద్రకాంతం తేజస్విని బైపీసీ విభాగం నుండి, నారాయణరెడ్డి సంధ్య సీఏసీ విభాగం నుండి ప్రతిభ అవార్డు దక్కించుకున్నారు. తమ కళాశాల విద్యార్థులకు ప్రతిభా అవార్డ్స్ దక్కడం పట్ల రీజెన్సీ నలందా యాజమాన్యం, ప్రిన్సిపాల్, అధ్యాపకులు హర్షం వ్యక్తపరిచారు.

**రాజంపేటకు రాష్ట్రస్థాయి గుర్తింపు రావాలి : డాక్టర్ జి ఎన్ నాయుడు**
రాజంపేటకు విద్యారంగంలో రాష్ట్రస్థాయి గుర్తింపు రావాలని రాజంపేట రీజెన్సీ నలంద కళాశాల చైర్మన్ డాక్టర్ జి ఎన్ నాయుడు తెలిపారు. ఇందుకోసం తమ కళాశాలలో విద్యా ప్రమాణాల పెంపుకు విద్యా సంవత్సరం ప్రారంభం నుండి ప్రత్యేక కృషి చేస్తున్నట్లు వివరించారు. ఇందుకోసం నిపుణులైన అధ్యాపకులను రాష్ట్రస్థాయి నుండి తీసుకొస్తున్నట్లు కూడా చెప్పారు. కళాశాలలో విద్యతోపాటు వ్యక్తిత్వ వికాసానికి కూడా ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. రానున్న రోజుల్లో రాజంపేట విద్యారంగంలో ప్రత్యేక స్థానాన్ని పొందాలన్నదే తమ లక్ష్యంగా రీజెన్సీ నలంద కళాశాల కృషి చేస్తున్నట్టు చెప్పారు. ఇటువంటి మరెన్నో అవార్డ్స్‌ను తమ కళాశాల విద్యార్థులు సాధిస్తుందన్న నమ్మకాన్ని డాక్టర్ జి. ఎన్. నాయుడు వ్యక్తపరిచారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**రామసముద్రం జూన్ 5 ప్రభాతవార్త**

అన్నమయ్య జిల్లా రామసముద్రం మండలంలో ప్రపంచ పరిసర దినోత్సవం సందర్భంగా ఎంపిడిఓ భానుప్రసాద్, టిడిపి పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం గురువారం నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ జూనియర్ కళాశాల, పాఠశాల గ్రామసచివాలయాలు డంపింగ్ యార్డ్ పరిసరాలలో మొక్కలు నాటారు. ఎంపిడిఓ భానుప్రసాద్, విజయ్‌కు మార్ గౌడ్ మాట్లాడుతూ బావితరాలకు కాలుష్యం లేని పర్యావరణాన్ని అందించాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ఉద్దేశమని తెలిపారు. మొక్కలు విరువిగా నాటి పర్యావరణాన్ని కాపాడాలని సూచించారు. మాలేనత్తం గ్రామ పంచాయతీ లోని సచివాలయం, పాఠశాలలో పంచాయతీ కార్యదర్శి, సచివాలయం సిబ్బంది టిడిపి నాయకులు రూపేష్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ భాను ప్రసాద్, మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్, టిడిపి యువనాయకుడు రూపేష్ రెడ్డి, ఏపీఓ మాధవి, నారాయణ రెడ్డి పంచాయతీ సెక్రటరీ మునిస్వామినాయక్ మండల అధికారులు, కళాశాల ప్రిన్సిపల్ చిట్టిబాబు సర్పంచులు, విద్యార్థులు పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది, ఉపాధి హామీ పథకం సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలి: ఎంపీడీఓ

**గాలివీడు, జూన్ 5(ప్రభాతవార్త):**

పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని ఎంపీడీఓ జవహర్‌బాబు పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గురువారం గాలివీడులో ఉపాధి హామీ కూలీలతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ ఇమిడి ఉందన్నారు. ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలన్నారు. ముఖ్యంగా ప్లాస్టిక భూతాన్ని తరిమికొడితేనే పర్యావరణాన్ని పరిరక్షించుకోవడం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ రామచంద్ర, టీఏ నరేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ అక్బర్, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రజల చారిత్రాత్మక తీర్పుకు ఏడాది పూర్తి

**మదనపల్లె, జూన్ 5 ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రజల చారిత్రాత్మక తీర్పు ఇచ్చి నేటికి ఏడాది పూర్తి అయ్యిందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. గురువారం బెంగుళూరు బస్టాండు టిడిపి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పెద్ద వెన్నుపోటుదారులని ల్యాండ్, శాండ్, వైన్‌లకు విముక్తి దినమని, ప్రజల ఆస్తులకు హక్కులు కల్పించిన దినమన్నారు. అంతేకాకుండా ప్రజాస్వామ్యం పునురుద్ధరించిన దినం అన్నారు. గత వైసిపి అరాచకరాలు ఇన్నిఅన్ని కావన్నారు. వైసిపి నాయకులు ప్రజలకు వెన్నుపోటు పొడిచి లక్షల కోట్లాది రుపాయలు ప్రజా ధనాన్ని దోచుకొన్నారని విమర్శించారు. అవినీతిపరుల అందరి చరిత్ర ప్రభుత్వం వద్ద ఉందన్నారు. పుంగనూరు రోడ్డు మార్గంలో 50ఎకరాల ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం చేసిన చరిత్ర వైకాపాకే దక్కిందన్నారు. ఎస్‌సి, ఎస్‌టి సబ్‌ప్లాన్ నిధులకు తూట్లుపొడిచి పక్కదారి పట్టించలేదా అన్నారు. వక్ఫ్‌ఆస్థులు అన్యాక్రాంతం చేయలేదా అని ప్రశ్నించారు. ప్రజాసమస్యల పరిష్కారానికి సిఎంఓ మెహితారాణి తెలిపారు. బాధిత పేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందించిన పాపాన పోలేదన్నారు. వైసిపి జన్మహక్కు వెన్నుపోటు అని టీవి యాంకర్ శ్యామలతో యాకింగ్ చేయించడం హాస్యాస్పదమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్, నాయకులు మోడెం సిద్దప్ప, ఎస్‌ఎం.రఫి, నవీన్‌చౌదరి, బాలుస్వామి, రాధ, భారతి, సోయాప్‌శీనా, నీలకంఠ, ఎర్రబల్లి వెంకటరణారెడ్డి, డ్యాన్స్ రెడ్డప్ప, మస్తాన్‌వల్లీ, జేసిబి వేణు, పూలకుంట హరి, విజయమ్మ తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## పుస్తక పటనా శక్తి శక్తిని పెంపొందించుటకే సమ్మర్ క్యాంపులు



**కురబలకోట జూన్ 5 ప్రభాతవార్త**
శాఖ గ్రంథాలయము కురుబలకోట ఉచిత సమర్ క్యాంప్ ముఖ్య ఉద్దేశ్యము బాలల దిశ నుండి పుస్తక పటనా శక్తి పెంపొందించుట విజ్ఞాన వికాసాన్ని పెంచుట మరియు ఇంగ్లీష్ గ్రామర్ బుక్స్ రీడింగ్ స్పోకెన్ ఇంగ్లీష్ డ్రాయింగ్ పేపర్ క్రాఫ్ట్ యోగ స్వర్ణాంధ్రప్రదేశ్ 2047 గురించి జీ.కే మ్యూజికల్ చైర్స్ మొదలగు అంశాలపై శిక్షణ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమము లో ఎండిఓ గంగయ్య కురుబలకోట పంచాయతీ సెక్రెటరీ శేషగిరిరావు జడ్పీ హైస్కూల్ క్రాఫ్ట్ మేడం నాగమణి గ్రంధాల అధికారి బి చంద్రశేఖర్ నాయక్ ఈ కార్యక్రమము 40 రోజులు పాటు జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది ముఖ్య అతిథులుగా హాజరైన ఈ కార్యక్రమంలో వారి చేతుల మీద బహుమతులు ప్రధానం చేయడం జరిగింది మరియు సచివాలయం సిబ్బంది మల్లికార్జున మరియు రిసోర్స్ పర్సన్ వల్లి గ్రంథాలయ సిబ్బంది పద్మావతమ్మలు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ మన అందరి భాద్యత


మొక్కలు నాటుతున్న దృశ్యం

**మదనపల్లె, జూన్ 5 ప్రభాతవార్త :**
పర్యావరణ పరిరక్షణ మన అందరి భాద్యత అని ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. గురువారం కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్, బ్యాంక్‌ఆఫ్ భరోడాల ఆధ్వర్యంలో కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ మొక్కలు నాటడం ద్వారా భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన జీవనాన్ని అందించవచ్చునన్నారు. విద్యార్థులు చిన్నవయస్సు నుంచే పర్యావరణ పట్ల అవగాహన పెంపొందించుకోవాలన్నారు. చెట్లు వేపుగా పెరిగితే కాలుష్య నియంత్రణ కూడా నివారణ అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ కె.సతీష్‌బాబు, డీన్ అకాడమిక్స్ డాక్టర్ వివిఎల్. భాస్కర్, హెచ్‌ఓడి డాక్టర్ టి.అమరనాథ్‌రెడ్డి, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రామ్ అధికారి అరుణ్‌కుమార్‌రెడ్డి, బ్యాంకు మేనేజర్ మహేంద్ర, అసిస్టెంట్ మేనేజర్ కోటిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సిటిఎంలో ముగిసిన హాకీ సమ్మర్‌క్యాంప్


క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న దృశ్యం

**మదనపల్లె, జూన్ 5 ప్రభాతవార్త :**
మదనపల్లె రూరల్ మండలం సిటిఎంలో గురువారం హాకి సమ్మర్‌క్యాంపు ముగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. స్పోర్ట్స్ అథారిటి ఆఫ్ జిల్లా హాకీ క్లబ్ ఆధ్వర్యంలో గత మే 1నుంచి 31వరకు హాకీ సమ్మర్ క్యాంపు నిర్వహించారు. 60మంది విద్యార్థులు హాకీ క్రీడాయప్‌లో రిజిస్ట్రేషన్ చేసుకొని పాల్గొన్నారు. ఈ క్యాంపులో విద్యార్థులు క్రీడా మెలుకవలు నేర్చుకొన్నారని కోచ్, ఫిజికల్ డైరెక్టర్ సురేష్‌బాబు తెలిపారు. ముగింపు కార్యక్రమం సందర్భంగా సచివాలయ సెక్రటరీ లక్ష్మీపతి, ఎంపిడిఓ తాజ్‌మస్సూన్, ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ సమ్మర్‌క్యాంపులో విజేతలకు నిలిచిన విద్యార్థులకు మెడల్స్, క్రీడాదుస్తులు అందజేశారు. పంచాయితీ కార్యదర్శి పవన్ విద్యార్థుల తల్లిదండ్రులకు, కోచ్, పీడి సురేష్‌బాబులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సిసి అధికారి గిరిధర్‌నాయక్,వ్యాయామ ఉపాధ్యాయులు నాగరాజు, సీనియర్ హాకీ క్రీడాకారులు శ్రీనివాసులు, సాయి, వెంకట్, అభిలాష్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం నిర్వహణపై శిక్షణ

**పెద్దమండెం జూన్ 5 ప్రభాతవార్త**
ప్రభుత్వం ప్రవేశపెట్టిన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకమునకు నిర్వహణపై గురువారం మండలంలోని ప్రాథమిక పాఠశాలలో ఎంఈఓ 2 రామకృష్ణ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో మండలంలోని 48 పాఠశాలల చెందిన నిర్వాహకులు హాజరయ్యారు మధ్యాహ్న భోజనంలో మెనూ ప్రకారం ఇవ్వాల్సిన ఆహారాన్ని మంచి రుచిగా తయారు చేయాలని సూచించారు. మెనూ ప్రకారం కోడిగుడ్డు చెక్కి రాగిజావ తదితర వాటిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టి ఉండాలని సూచించారు ఆహారంలో పౌష్టికాహారం ఆకుకూరలు బెల్లం రాగి జావ కోడిగుడ్డు మెనూ ప్రకారం అందించాలని తెలిపారు అలాగే మండల రిసోర్స్ పర్సన్ రేష్మ మెను తయారు చేయడం వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆధ్యాపకులు వంటల నిర్వహకులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ రామకృష్ణ

## రైతు బజార్‌కు రూ.26 లక్షలతో ప్రతిపాదనలు


స్థల పరిశీలన చేస్తున్న ఏడిఎం, ఏఎంసీ బృందం

**పీలేరు జూన్ 5 ప్రభాతవార్త:**
పీలేరులో రైతు బజార్ ఏర్పాటుకు రూ.26 లక్షలతో ప్రతిపాదనలు పంపినట్లు అన్నమయ్య జిల్లా వ్యవసాయ శాఖ మార్కెట్ కమిటీ అధికారి త్యాగరాజు తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గురువారం ఏడియం త్యాగరాజు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పురం రామమూర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణంతో పాటు వారపు సంత సమీప స్థలాలను రైతు బజారు ఏర్పాటు కోసం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు తాము పండించిన కూరగాయలు, పండ్లు, ఆకుకూరలు, ఇతర పంటలను గిట్టుబాటు ధరకు అమ్ముకునేందుకు వెసులుబాటు కల్పిస్తూ వారికి అండగా నిలవాలన్నదే ప్రభుత్వ దేయమన్నారు. పీలేరు మార్కెట్ కమిటీ పాలకవర్గం ఏర్పడిన తర్వాత ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డితో సంప్రదించి టమోటా మార్కెట్ ను పునః ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామని వారన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు రహంతుల్లా, వనిత, అనురాధ, ఖాదర్, సురేష్, మార్కెట్ యార్డ్ సిబ్బంది పాల్గొన్నారు.

## శారీరక మానసిక పరమైన సమన్వయాన్ని సాధించడమే యోగ ప్రధాన లక్ష్యం


యోగా శిక్షణ కిష్టన్న యోగ మాస్టర్ పీవీఎస్ లక్ష్మి

**పీలేరు జూన్ 5 ప్రభాతవార్త:**
ఉరుకుల పరుగుల జీవితంలో మనిషికి ప్రశాంతత లేకుండా పోతుందని శారీరక, మానసిక పరమైన సమన్వయాన్ని సాధించడమే యోగా ప్రధాన లక్ష్యమని, షి దివ్య యోగ విద్యాలయం నిర్వాహకులు,యోగ థెరపిస్టు పి.వీ.ఎస్ లక్ష్మీ అన్నారు. గురువారం ఉదయం యోగాంధ్ర లో భాగంగా పీలేరు పంచాయతీ కార్యాలయంలో ఈవో గురు మోహన్ సారథ్యంలో ఎంపీడీవో శివశంకర్‌తో పాటు కార్యాలయం సిబ్బంది యోగాసనాలు,ప్రాణాయామం ధ్యానము సాధన చేశారు. ఈ సందర్భంగా డా : లక్ష్మీ మాట్లాడుతూ యోగాతో ప్రశాంతత, విశ్రాంతి, మానసిక ఆరోగ్యం మెరుగయ్యే ఎన్నో ప్రయోజనాలు పొందవచ్చునని, యోగా ఆసనాలు చేస్తే స్థిరంగా ఉండటం శరీర అవయవాలకు మనసుకు మధ్య సమన్వయం మెరుగుపడుతూ ఏకాగ్రత పెరుగుతుందని, 8 ఏళ్ల యువకుల నుండి 80 ఏళ్ల వృద్ధుల వరకు యోగా సనాలు చేయవచ్చునని దాంతో విద్యార్థులకు జ్ఞాపకశక్తి తో పాటు మెదడు చురుగ్గా పనిచేస్తుందన్నారు. యోగాలో ఉన్న ఆసనాలు ఎలా చేయాలో అవగాహన ఉంటే యోగాను ఎవరైనా ఎక్కడైనా సాధన చేయవచ్చునని, ప్రపంచ దేశాలకు భారత్ అందించిన అద్భుతాలలో యోగా ఒకటన్నారు.

## యోగాంధ్రకు ప్రతి ఒక్కరు హాజరు కావాలి

**లక్కిరెడ్డిపల్లె జూన్ 05, ప్రభాతవార్త**
ఈనెల ఏడో తేదీన మెగా యోగాంధ్ర దినం సందర్భంగా ప్రతి ఒక్కరూ స్థానిక జడ్పీహెచ్ హైస్కూల్లో హాజరుకావాలని ఎంపీడీవో ఉషారాణి పిలుపునిచ్చారు గ్రామ ప్రజలందరూ కూడా హాజరై యోగాసనాలు చేసుకోవాలన్నారు యోగ వల్ల ఎంతో ఆరోగ్యంగా ప్రశాంతంగా ఉంటారని దేశ ప్రధాని నరేంద్ర మోడీ ఆదేశానుసారం ప్రతి ఒక్కరు ఆచరించి ఆరోగ్యని కాపాడుకోవాలని కోరుతున్నామన్నారు ప్రతి ఒక్కరు ప్రతి గ్రామం నుంచి ఉదయం ఏడు గంటలకు లక్కిడిపల్లి జడ్పీ హైస్కూల్లో యోగాకు హాజరు కావాలన్నారు.

## రాయితీతో రైతులకు వేరుశనగ విత్తనాలు పంపిణీ

**పీలేరు జూన్ 5 ప్రభాతవార్త**
పీలేరు మండలంలోని రైతులకు 40 శాతం సబ్సిడీతో త్వరలో వేరుశనగ విత్తన కాయలను అందించనున్నారని అగ్రికల్చరల్ ఏఓ రమాదేవి తెలిపారు. తమ తమ గ్రామాల్లో రైతు సేవా కేంద్రానికి వెళ్లి భూమికి సంబంధించిన పాస్ బుక్, ఆధార్ కార్డు తో పాటు తమ దగ్గర ఉన్న చరవాణిని తీసుకువెళ్లి రిజిస్ట్రేషన్ చేయించుకుంటే ఓటిపి వస్తుందని దాని ప్రకారం రైతులకు విత్తన కాయలు పంపిణీ చేస్తామన్నారు. ఎకరా భూమి కలిగిన ప్రతి రైతుకు ప్రస్తుతానికి ఒక బస్తా వేరుశనగ విత్తనాలు అందించనున్నారని అదేవిధంగా ఎక్కువ భూమి ఉన్న వారికి రెండు బస్తాలు మాత్రమే ఇవ్వనున్నారని, తీసుకున్న రైతులు పంట సాగు చేయాలని అలా సాగు చేయని వారికి అన్నదాత పథకం వర్తించదని తెలిపారు. జిల్లా అధికారులు ఆదేశాలిస్తే త్వరలో రైతులకు సబ్సిడీ రూపంలో 30 కిలోలు వేరుశనగ నారాయణి రూ 1710, కె 6 రకం బస్తా 1674కు ఇస్తామని అగ్రికల్చరల్ ఏవో రమాదేవి తెలియజేశారు.

## ఎన్టీఆర్ నూతన విగ్రహ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**మైదుకూరు, జూన్ 05, ప్రభాతవార్త:**
మున్సిపాలిటీ నందు నూతనంగా కడప రోడ్డు లో ఏర్పాటు చేయబోతున్న ఎన్టీఆర్ విగ్రహ ఏర్పాటు పనులను పరిశీలించిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్,ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు(అడ్వకేట్), ఉప్పు గుంటపల్లి సి.కిషోర్ యాదవ్ కాంట్రాక్టర్ (కిషోర్ కన్ స్ట్రక్షన్), మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏ.పీ.రవీంద్ర, కోన సుబ్బారావు పాల్గొన్నారు.



## ఘనంగా యోగాంధ్ర వేడుకలు విజయవంతం



**సిద్ధవటం జూన్ 5 ప్రభాతవార్త**
యోగాంధ్ర, 2025 లో భాగంగా ఒకే భూమి, ఒకే ఆరోగ్యం అనే వినాదంతో కడప జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలలో యోగ, బ్యా సం నిర్వహించారు మండల కేంద్రమైన సిద్ధవటంలో పురావస్తు శాఖ కోట, పార్క్ ప్రదేశంలో గురువారం యోగేంద్ర కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా కడప ఆర్డిఓ జాన్ ఇర్విన్ మాట్లాడుతూ ప్రజలలో ఆరోగ్యం పట్ల అవగాహన పెంచుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన యోగాంధ్రలో భాగంగా సిద్దవటం కోట పార్కు ప్రదేశంలో యోగ శిబిరం ఏర్పాటు చేశామని రోజుకు కేవలం 30, నిమిషాలు యోగా చేస్తే శారీరక దృఢ త్వం మానసిక శాంతి సిద్ధిస్తాయని ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి ఒక ఉత్తమమైన మార్గం యోగా అని తెలిపారు యోగాంధ్ర ద్వారా ఆరోగ్య జీవనశైలి ప్రతి ఒక్కరికి చేరే విధంగా యోగాంధ్రతో ఆరోగ్యాంధ్ర సాధించాలన్నారు, జిల్లా యోగా స్పెషల్ ఆఫీసర్ సురేష్ బాబు మాట్లాడుతూ ఇలాంటి యోగా కార్యక్రమాలు ప్రతి పాఠశాల స్థాయిలో నిర్వహిస్తే యువతలో ఆరోగ్య చైతన్యం, పెరుగుతుందని ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి యోగ నిర్వహించడం ఒక ఉత్తమమైన మార్గమని తెలిపారు యోగ కార్యక్రమానికి అన్ని విధాలుగా మౌలిక వసతులు సమకూర్చిన రాజంపేట పార్లమెంట్ జనసేన పార్టీ సమన్వయకర్త అతి కారి కృష్ణకు అధికారులు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో మెప్మా పిడి, కిరణ్ కుమార్ రెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్ జయసింహ, తాసిల్దార్ ఆకుల, తిరుమల బాబు, మండల అభివృద్ధి అధికారి ఫణి రాజకుమారి డిప్యూటీ తాసిల్దార్, మాధవి లత, ఆయుష్ వైద్యులు, మురళి బాబు, ఎస్ ఎం డి, హమీద్, అల్లోపతి వైద్యులు, డాక్టర్ ప్రకాష్, రంగ లక్ష్మి, పంచాయతీరాజ్ ఏఈ నాగరాజు, మండల ఎస్పై మహమ్మద్ రఫీ, మండల విస్తరణ అధికారి మెహతాబ్ యాస్మిన్, ఉపాధి హామీ ఏపీవో నరసింహులు, పంచాయతీ సెక్రటరీలు రెవిన్యూ, తదితర అధికారులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు ఆదర్శంగా నిలబడదాం

**తంబళ్లపల్లె జూన్ 5 ప్రభాతవార్త :**

నేటి కాలుష్య పర్యావరణాన్ని పరిరక్షించడానికి మొక్కలు నాటి సంరక్షించి అందరికీ ఆదర్శంగా నిలబడదామని ఎంపీడీవో ఉపేందర్ రెడ్డి సూచించారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మల్లయ్య కొండ కింద ఉపాధి హామీ ఇంకుడు గుంత వద్ద మొక్కలు నాటి ప్రతి ఒక్కరు పారిశుద్ధం పాటించడంతోపాటు ప్లాస్టిక్ నిషేధం, మొక్కలు నాటి సంరక్షించి భావితరాలకు స్ఫూర్తిగా నిలిచి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ త్యాగరాజు, ఏపీవో అంజనప్ప, టెక్నికల్ అసిస్టెంట్ పుష్పకుమారి, ఫీల్డ్ అసిస్టెంట్లు రమేష్, శ్రీకాంత్ రెడ్డి, వేమ నారాయణ, సాయి ప్రతాప్ ఉపాధి సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని కాపాడండి




**చాపాడు. జూన్ 5.ప్రభాతవార్త**
మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని ఎంపీడీవో వీర కిషోర్ తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండలంలోని లక్ష్మీపేట గ్రామమనందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ వ్యవస్థలను దాని హానికర ప్రభావం నుండి రక్షించడానికి ప్రతి ఒక్కరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని విధిగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ జగదీశ్వర్ రెడ్డి, టిడిపి నాయకుడు శేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకట నాయుడు, ఉపాధి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీనిధి రుణ బకాయిలపై ముమ్మర విచారణ

**తంబళ్లపల్లె జూన్ 5 ప్రభాతవార్త :**

మండలంలో గతంలో పేరుకుపోయిన రూ 11,83,536 శ్రీనిధి బకాయిలపై గురువారం డిపిఎం వేణుమాధవ్, ఏజీఎం సంతోష్ కుమార్, ఏపీఎం గంగాధర్, శ్రీనిధి మేనేజర్ అమరావతిల ఆధ్వర్యంలో ముమ్మరంగా విచారణ జరిగింది. ఈ విషయమై ఉదయం మండలంలోని కోటకొండ, జుంజురపెంట పంచాయతీలలో నిధుల దుర్వినియోగం పై అప్పటి సీసీ శ్రీనివాసులు ప్రమేయం ఉందని తెలియడం తో సంబంధిత సభ్యులతో విచారణ కమిటీ సభ్యులు చర్చలు జరిపారు. ఈ విచారణలో సభ్యులు సిసి ప్రమేయంపై ఫిర్యాదు చేయడంతో విచారణ అధికారులు ఆయనపై ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయించాలని సూచించారు. మండలంలోని మహిళా సంఘాలకు 2024,2025 ఆర్థిక సంవత్సరంలో రూ 4.60 కోట్లు టార్గెట్ ఇవ్వగా ఈ ఆర్థిక సంవత్సరం 2025,2026 కు గాను మండలానికి 7 కోట్లు కేటాయించినా ఇంతవరకు ఒక్క రూపాయి కూడా మహిళా సంఘాలకు రుణాలు అందలేదు. శ్రీనిధి ఉన్నతాధికారులు గత బకాయిలను దృష్టిలో ఉంచుకొని ఎవరో ఒకరిద్దరు చేసిన అప్పుకు మండలంలోని వందలాదిమంది మహిళా సభ్యులకు రుణాలు ఇవ్వకపోవడంపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి శ్రీనిధితో పాటు ఎక్కువగా ఎస్సీ వర్గాలు కలిగిన తంబళ్లపల్లె మండలానికి ఉన్నతి రుణాలు మంజూరు చేయాలని ఎస్సీ మహిళ సభ్యులు కోరుతున్నారు. ఈ విచారణలో సీసీలు, సంఘ మిత్రలు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండగ చేసుకోవాలి

**లక్కిరెడ్డిపల్లి జూన్ 06 ప్రభాతవార్త**
హిందూ ధర్మాన్ని కించపరచకుండా ఎలాంటి గోహత్యలు చేయకుండా ప్రశాంతంగా పకృతి పండగ జరుపుకోవాలని తాసిల్దార్ శ్రీనివాసులు సిఐ కొండారెడ్డి పేర్కొన్నారు గురువారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో హిందూ ముస్లిం పీస్ కమిటీ ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశంలో భిన్నత్వ లేఖత్వం ముస్లిం హిందూ అందరూ కలిసి జీవిస్తున్నామని ఇలాంటి వాతావరణంలో ఎలాంటి గోవు హత్యలను చేయకుండా ప్రశాంత వాతావరణంలో పండగ జరుపుకోవాలని వారు ముస్లిం సోదరులకు సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఉషారాణి ఎస్సై రవీంద్ర హిందూ ముస్లిం సోదరులు పాల్గొన్నారు.


పీస్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న తాసిల్దార్ శ్రీనివాసులు

# వన మహోత్సవం నాటికి జిల్లాలో 21 లక్షల మొక్కల నాటడమే లక్ష్యం



మొక్కలు నాటుతున్న జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి,జెసి ఆదర్శ్ రాజేంద్రన్, సబ్ కలెక్టర్ నైదియాదేవి, మొక్కలకు నీరు పోస్తున్న సబ్ కలెక్టర్ నైదియాదేవి

రాజంపేట అర్బన్, జూన్ 5 ప్రభాతవార్త

వచ్చే వనమహోత్సవం నాటికి జిల్లా వ్యాప్తంగా 21 లక్షల మొక్కలు నాటాలని లక్ష్యంగా పెట్టుకుని అందుకు అనుగుణంగా ప్రణాళికలు రూపొందించినట్లు జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి వెల్లడించారు.గురువారం ఉదయం అన్నమయ్య జిల్లా రాజంపేట శివారులోని నగరవనంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ మహోత్సవం జిల్లా స్థాయి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్, రాజంపేట ఎంఎల్ఏ ఆకేపాటి అమర్నాథరెడ్డి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, సబ్ కలెక్టర్లు నైదియాదేవి, మేఘస్వరూప్, డీఎఫ్ఓ ఆర్. జగన్నాథ్ సింగ్, రాజంపేట ఏఎస్పి మనోజ్ రామనాథ్ హెగ్డే, సబ్ డిఎఫ్ఓలు జి సుబ్బురాజు, ఎస్.శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ పోలా శ్రీనివాసులురెడ్డి, అన్నమయ్య జిల్లా బిజెపి అధ్యక్షులు సాయిలోకేష్, ఇతర ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొని వారి వారి పేర్లతో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా నగరంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ మరియు వన మహోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజంపేట నగరవణంలో అత్యంత వేడుకగా జిల్లా స్థాయి కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జిల్లా వ్యాప్తంగా 4.36 లక్షల మొక్కలు నాటడం జరుగుతోందన్నారు. వచ్చే వన మహోత్సవం నాటికి 21 లక్షల మొక్కలకు పెంచే విధంగా ప్రణాళికలు రూపొందించుకొని ముందుకు వెళ్తున్నామన్నారు.రాష్ట్రంలోని మొత్తం భూభాగంలో 50 పచ్చదనంతో నింపాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఉద్దేశం, ఆశయాలకు అనుగుణంగా జిల్లాలో పచ్చదనం పెంపు కోసం కృషి చేస్తున్నామన్నారు. ప్రపంచవ్యాప్తంగా ప్లాస్టిక్ కాలుష్య రహితాన్ని నివారించడం ప్రధాన ధ్యేయంగా చేస్తున్న కృషిలో భాగంగా జిల్లాలో పర్యావరణ, వాయు కాలుష్యం నివారణకు విరివిగా మొక్కలు నాటడం జరుగుతోందన్నారు. ఈ ఏడాది మనకు రుతుపవనాలు ముందుగానే వచ్చాయి. వర్షాలు పడ్డాయి కాబట్టి మొక్కలు బాగా పెరిగేందుకు అవకాశం ఏర్పడిందన్నారు.మొక్కలు నాటడమే కాదు వాటిని సంరక్షించడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు.జిల్లాలో ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి వాటిని రక్షించి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజంపేట నగర ప్రముఖులు, విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# దుర్యోధుని వధకు అశేష ప్రజానీకం





చిన్నమండెం జూన్ 5 ప్రభాతవార్త:

మండలంలోని కొత్తపల్లి గ్రామం మల్లూరు అమ్మ తల్లి దేవస్థానం నందు జరుగుతున్న మహాభారతము కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం దుర్యోధని వధ కార్యక్రమాన్ని నాటకము ద్వారా ప్రదర్శించారు. ఈ సన్నివేశాన్ని చూడడానికి అశేష ప్రజలు హాజరయ్యారు . ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా మరియు యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆధ్వర్యంలో కుమారుడు నిచ్చల్లె నాగిరెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని దుర్యోధన నాటకాన్ని వీక్షించారు. అలాగే అగ్నిగుండం యర్పాటు చేసి పూజలు నిర్వహించారు. పాండవులకు పట్టాభిషేకం జరిగింది.రాత్రి రామాయణం హరికథ ను వివరించారు. ఈ కార్యక్రమానికి కొత్తపల్లి, మల్లూరు, వండాడి, చాకిబండ, దేవగుడిపల్లి గ్రామాల నుండే కాకుండా చిన్నమండెం మండలంలోని భక్తాదులు , మరియు ఇతర మండలాల భక్తులు కూడా అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చెట్లను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుకుందాం



రామాపురం జూన్ 05 ప్రభాతవార్త

మండల వ్యాప్తంగా చెట్లను నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం అని ఉపాధి హామీ ఎపిఒ పెంచలయ్య పేర్కొన్నారు. మండలంలో ఉపాధి హామీ పథకం లో చేపట్టిన పనుల ఫారం ఫాండ్స్ పనుల బండ్ పైన నీటి సౌకర్యం ఉన్న 52 చోట్ల గురువారం అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవ సందర్భంగా మొక్కలు నాటారు రాచపల్లి పంచాయతీ లోని యూపీ స్కూల్ ఆవరణంలో ఫారెస్ట్ అధికారులు వంగిమల ఫారెస్ట్ సెక్షన్ అధికారి భరణి కుమార్ ఆధ్వర్యంలో గ్రామటిడిపి నాయకులుతో కలసి మొక్కలు నాటించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవాళి మనుగడకు చెట్లు ఎంత అవసరమన్నారు ప్రాణకోటి జీవించడానికి ఆక్సిజన్ చెట్ల నుండి వస్తుందని సకాలంలో వర్షాలు కురవాలన్నా పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు పాఠశాలలు ప్రభుత్వ కార్యాలయాలు అంగన్వాడి కేంద్రాల ఆవరణలో రైతులు తమ పొలాల గట్ల పైన ఇళ్ల వద్ద కాలి స్థలాల్లో చెట్లను పెంచాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు ఫీల్డ్ అసిస్టెంట్లు ఫారెస్ట్ అధికారులు సిబ్బంది రాచపల్లిటిడిపి గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కోటి మొక్కలు నాటే కార్యక్రమం



పెనగలూరు, జూన్ 05 ప్రభాతవార్త

ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా పెనగలూరు మండలములో 1260 మొక్కలు నాటడం జరిగింది. ఎంపిడిఓ, యెపీవో, ఈసీ ఉపాధి హామీ సిబ్బంది ఈటమార్పురం గ్రామ పంచాయితిలో పాల్గొన్నారు. మండల ప్రజలందరూ ఈ కార్యక్రమానికి సహకరించి భాగస్వాములు అయి హరిత మండలంగా మన మండలాన్ని ముంధుకు తీసుకుపోవలని ఎంపీడీవో పిలుపునిచ్చారు.

# ప్రపంచ పర్యావరణ దినోత్సవం

సిద్ధవటం జూన్ 05 ప్రభాతవార్త

11వ ఎ.పి.స్పెషల్ పోలీస్ బెటాలియన్ భాకరపేట లో కమాండెంట్ శ్రీ కె. ఆనంద రెడ్డి ఆదేశానుసారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భముగా మొక్కలు నాటే కార్యక్రమము చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమము యొక్క ముఖ్య వుద్దేశ్యం పర్యావరణ కాలుష్యం, వాయు కాలుష్యం, ప్లాస్టిక్ వ్యర్థాలు, మరియు ఇతర సమస్యలను తగ్గించడం మరియు పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం అవగాహన కల్పించడం కోసం బెటాలియన్ ఆవరణలో ఎర్రచందనం, రావి, కానుగా, నేరేడు, మర్రి 500 మొక్కలను నాటడం జరిగినధి. ఈ కార్యాక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్లు శ్రీ పి.యెన్.డి ప్రసాద్ కె. వెంకట రెడ్డి, బి. వెంకట శివుడు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడమైనది.




## అన్నదాన కార్యక్రమంలో నిచ్చల్ నాగిరెడ్డి

అన్నదానం మహా పుణ్యకార్యం



చిన్నమండెం, జూన్ 5 ప్రభాత వార్త :

మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి తనయుడు టిడిపి యువ నాయకులు నిచ్చల్ నాగిరెడ్డి గురువారం చిన్నమండెం మండలం, కొత్తపల్లి కస్పానందు జరిగిన మహాభారతం సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా టిడిపి యువ నాయకులు నిచ్చల్ నాగిరెడ్డి మాట్లాడుతూ అన్నదానం మహా పుణ్యకార్యమని మహాభారతంలో పాల్గొన్న ప్రజలకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కొత్తపల్లె కస్పానందు జరిగిన మహాభారతం అత్యంత ఘనంగా నిర్వహించడం జరిగిందని వచ్చే ఏడాది మహాభారతం మరింత ఘనంగా నిర్వహించేందుకు తమ వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆకస్మికంగా చౌకదుకాణం తనిఖీ చేసిన కలెక్టర్

పుల్లంపేట జూన్ 5( ప్రభాతవార్త)



మండలం ఎగువరెడ్డి పల్లె చౌక దుకాణాన్ని జిల్లా కలెక్టర్ చామకూరి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన నిత్యవసర వస్తువుల పంపిణీ పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న చౌక దుకాణాలద్వారా నిత్యవసర వస్తువులు పంపిణీ సక్రమంగా నిర్వహించాలని తూకాల్లో ఏ మాత్రం తేడా వచ్చిన ఒక గ్రాము తగ్గిన కూడా చర్యలు తప్పవని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా చౌక దుకాణం ఏ ఏ సమయాల్లో నిర్వహిస్తున్నారు ఆ దుకాణం పరిధిలో ఎంతమంది లబ్ధిదారులు ఉన్నారు, ఇప్పటివరకు ఎంతమందికి నిత్యావసర వస్తువులు పంపిణీ చేశారు,అలాగే ఆ చౌక దుకాణం పరిధిలో 65 ఏళ్లు పైబడిన వృద్ధులు ఎంతమంది ఉన్నారు,. ఇప్పటివరకు ఎంతమందికి ఇంటింటికి డోర్ డెలివరీ చేశారు., తదితర వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన సమయాలలో ఉదయం, సాయంత్రం తప్పనిసరిగా చౌక దుకాణాన్ని నిర్వహిస్తున్నామని ఆచౌక దుకాణం పరిధిలో 65 ఏళ్లు పైబడిన వృద్ధులు 37 మంది ఉన్నట్లు తాసిల్దార్ కిషోర్ కలెక్టర్కు వివరించారు. 65 ఏళ్లు పైబడిన వృద్ధులకు మరియు దివ్యాంగులకు ఇంటి వద్దకే తప్పనిసరిగా డోర్ డెలివరీ చేయాలని చౌకదుకాణం డీలర్ కు జిల్లా కలెక్టర్ చామకూరిసూచించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు పెంచండి పర్యావరణాన్ని కాపాడండి

సిద్ధవటం జూన్ 05, ప్రభాతవార్త



నేడు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాజంపేట జనసేన పార్టీ పార్లమెంట్ అధ్యక్షులు అతికారి కృష్ణ సిద్ధవటంలో చెట్లు నాటినారు. ఈ కార్యక్రమంలో అతికారి కృష్ణ మాట్లాడుతూ భవిష్యత్ తరాలకు మనం అందించగల గొప్ప బహుమతి పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన పర్యావరణం. మనం బాధ్యతాయుతంగా వ్యవహరించి పర్యావరణ పరిరక్షణ కర్తవ్యాన్ని నిర్వర్తిద్దాం. మొక్కలు నాటండి, నీటి కాలుష్యాన్ని నివారించండి అని తెలియజేశారు. ఆయనతోపాటు అతి కారి చిన్న వెంకటయ్య సిద్ధవటం సర్పంచ్ ప్రతినిధి భవనాసి ఓబులయ్య మహబూబ్ బాషా పి గంగయ్య వెంకటకళ్యాణ్ విజయ్ జనసేన నాయకులు జనసేన కార్యకర్తలు మరి కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## మొక్కలు నాటుదాం
## పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం..



లక్కిరెడ్డిపల్లి; జూన్ 05 ప్రభాతవార్త

మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం అని మండల తహసిల్దార్ శ్రీనివాసులు, ఇన్చార్జ్ ఎంపీడీవో ఉషారాణిలు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ నిలోఫర్ బేగం పేర్కొన్నారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రి నందు ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ చెట్లను పెంచడం ప్రభుత్వ బాధ్యతగా చూడకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా చూసినప్పుడే భావితరాలకు మంచి కాలుష్య రహిత సమాజాన్ని అందించగలమని అన్నారు. వివిధ ఫ్యాక్టరీల ద్వారా,మనుషుల ద్వారా వెలువడే కార్బన్డయాక్సైడ్ లను చెట్లు పీల్చుకొని ఆక్సిజన్ మనకు అందిస్తాయి కాబట్టి చెట్లను పెంచడం ఒక సామాజిక బాధ్యతగా తీసుకోవాలన్నారు. భూ మండలంపై పెరుగుతున్న కాలుష్యాన్ని తగ్గించేందుకు, ప్రాణ వాయువు అయిన ఆక్సిజన్ శాతాన్ని పెంచేందుకు, వర్షాలు పడేందుకు,విపత్తుల సమయం లో చెట్లు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. అనంతరం ఆసుపత్రి సూపరిడెంట్ నిలోఫర్ బేగం మాట్లాడుతూ భూమి మీద పశుపక్షాదుల నివాసం చెట్లే అని, మానవ జీవన విధానంలో చెట్ల పాత్ర ఎంతో ముడిపడి ఉందని ,స్వచ్ఛమైన అహ్లాదకరమైన వాతావరణం ఏర్పాటు చేయడం గురించి మొక్కలు నాటాలని, నాటిన ప్రతి మొక్కను కాపాడవలసిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి డాక్టర్లు ధరణి , రెడ్డి కృష్ణ ,పంచాయితీ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి, డిటి రెడ్డన్న, చంద్రాయుడు,ఏపీఓ ఢిల్లీ బాబు,జేఈ హారూణ్ భాషా,టెక్నికల్ అసిస్టెంట్ చంద్రశేఖర్ ఫీల్డ్ అసిస్టెంట్ నసరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షించడం అందరి బాధ్యత

ఎమ్మెల్యే షాజహాన్‌బాషా



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే

మదనపల్లె, జూన్ 5 ప్రభాతవార్త :

మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. గురువారం మున్సిపాలిటి పరిధిలోని పాత బైపాస్‌రోడ్డు గొల్లపల్లె నందు రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. మున్సిపల్ కమీషనర్ ప్రమీళ ఆధ్వర్యంలో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పచ్చదానాన్ని పెంపొందింపచేయాలన్నారు. పట్టణంలో కొత్తగా నిర్మించే భవనాల వద్ద కూడా విధిగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. పట్టణంలో మొక్కలు వేపుగా పెరిగితే కాలుష్య నియంత్రణ అవుతుందన్నారు. కాలుష్యం నియంత్రణ చేసినపుడే పట్టణ ప్రజలు ఆరోగ్యవంతులుగా ఉంటారన్నారు. అనంతరం ఎమ్మెల్యే వివిధ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ప్రమీళ, టిపిఓ జకీయాఖాతం, డిఈ శ్రావణి, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## చెట్లను నాటుదము పర్యావరణ పరిరక్షిద్దాం

డాక్టర్ జె.వినయ్ కుమార్ మెడికల్ ఆఫీసర్



బద్వేల్ జూన్ 5 ప్రభాతవార్త

తొట్టిగారిపల్లె ప్రపంచ పర్యావరణ దినోత్సవం మరియు హరితంధ్రలో భాగంగా ప్రభుత్వ ఆదేశాల మేరకు బద్వేల్ మండలం వనంపుల సచివాలయం, ఆష్మాన్ ఆరోగ్య మందర్ నందు చెట్లు నాటే కార్యక్రమం జరగండమైది, అనంతరం యోగంధ్ర లో డాక్టర్ జె. వినయ కుమార్ మెడికల్ ఆఫీసర్ ప్రాథమీక ఆరోగ్య కేంద్రం తొట్టిగారిపల్లి వారు మాట్లాడుతు పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత , పచ్చని చెట్ల వలన మనకు ఎన్నో లాభాలు ఉన్నాయి కాబట్టి ప్రతి ఒక్కరూ చెట్లు నాటి సంరక్షించవలసిన బాధ్యత అని పేర్కొనడమైనది. అదేవిధంగా మన ఆరోగ్యంగా ఉండాలంటే ఈ రోజుల్లో యోగా చేయడము ఎంతో ముఖ్యమని దీని వలన మనకు అసంక్రమణ వ్యాధులు అయినటువంటి బీపీ షుగర్ మొదలగు వ్యాధులు నివారణ చేసుకునే దానికి ఎంతైనా ఆవశ్యకత ఉన్నదని పేర్కొన్నమైనది అంతరము ప్రజా ప్రతినిధులు మరియు ఉపాధిహామీ పథకం సిబ్బంది ఆరోగ్య సిబ్బంది కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ జ్యోష్ణ యోగా కార్యక్రమంలో చేపించడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ జె వినయ్ కుమార్ మెడికల్ ఆఫీసర్, హెల్త్ ఎడ్యుకేటర్ బి. వెం గయ్య ఉపాధి పథకం అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఉపాధి హామీ సిబ్బంది మరియు ప్రజాప్రతినిధులు ఆరోగ్య సిబ్బంది పాల్గొనడం అయినది.

## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

ప్రొద్దుటూరు, జూన్ 5, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని భవిష్యత్తు తరాల కోసం పర్యావరణాన్ని కాపాడాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. గురువారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం మరియు హరిత ఆంధ్రప్రదేశ్ లో భాగంగా మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న గాంధీ పార్కు నందు 150 మొక్కలు, జమ్మలమడుగు రోడ్డు ఇరువైపులా చెట్లు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. భవిష్యత్తు తరాల కోసం పర్యావరణాన్ని మరియు ప్రకృతిని కాపాడాలని సూచించారు. అనంతరం పురపాలక సంఘం అధికారులు మరియు సచివాలయాల సిబ్బంది మరియు ప్రజల ద్వారా ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్ ఎస్ నూర్ భాషా, మరియు అసిస్టెంట్ ఇంజనీర్లు దిల్షాద్, సురేంద్రనాథ్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.



## అమరావతి జర్నలిస్ట్ క్రికెట్ టోర్నీ రాష్ట్ర విజేత కడప



పులివెందుల, జూన్ 5, ప్రభాతవార్త:

గుంటూరు కేంద్రంగా జూన్ 2 వతేది నుంచి 4వ తేది వరకు జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో జరిగిన అమరావతి జర్నలిస్ట్ రాష్ట్ర క్రికెట్ టోర్నీ విజేతగా కడప జిల్లా విజయం సాధించింది. లీగ్ మ్యాచ్‌లో నెల్లూరు పైన 29 పరుగుల తేడాతో విజయం సాధించి క్వార్టర్ ఫైనల్ లో విజయనగరం మీద 118 పరుగులు తో,సెమీఫైనల్ లో శ్రీకాకుళం పై 38 పరుగుల తేడాతో గెలుపొంది ఫైనల్ కు దూసుకెళ్లింది. ఫైనల్ మ్యాచ్ లో టాస్ ఓడి బ్యాటింగ్ కి దిగిన కడప జట్టు నిర్ణీత 16 ఓవర్లలో 169/4 పరుగులు సాధించగా చిత్తూరు జట్టు 16 ఓవర్లు ముగిసే సరికి 135/6 పరుగులు సాధించడంతో కడప జట్టు చిత్తూరు జట్టుపై 34 రెండు తేడాలతో విజయం సాధించి రాష్ట్రస్థాయి టోర్నీని సాధించింది.

## పర్యావరణ పరిరక్షణకు సమిష్టిగా కృషి చేద్దాం



పీలేరు జూన్ 5 ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణకు కృషిగా కృషి చేద్దామని రాయచోటి ఆర్డిఓ శ్రీనివాసులు పిలుపునిచ్చారు. ప్రభుత్వ స్థలాలు, సినిమా థియేటర్ల పరిశీలన కోసం గురువారం పీలేరుకు వచ్చిన ఆర్డిఓ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక తహశీల్దారు కార్యాలయం ఆవరణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు భీమేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు. అలాగే స్థానిక తిరుపతి రోడ్డులోని ఏపీఎస్పీడీసీఎల్ డివిజన్ కార్యాలయం ఆవరణంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి, డిఈఈ అమీర్ బాష, పట్టణ ఏఈ ఖాదర్ ఇలాహి, సిబ్బంది కూడా మొక్కలు నాటారు. పీలేరు అటవీ శాఖ అధికారిణి సబీహా సుల్తానా ఆధ్వర్యంలో మండలంలోని మేళ్లచెరువు గ్రామంలో మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని, ప్లాస్టిక్ వినియోగాలు మానాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ప్రతినిత్యం యోగ సాధన చేయాలి

ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ స్వర్ణలత

రాజంపేట అర్బన్, జూన్ 5 ప్రభాతవార్త

ప్రతినిత్యం యోగా సాధన ద్వారా ఆరోగ్య పంతులుగా మారతారని, దీర్ఘకాలిక రోగాలు కూడా నయమవుతాయని స్థానిక అన్నమాచార్య ఫార్మసీ కళాశాలలో ఆయుష్ డిపార్ట్మెంట్ డాక్టర్ కె.జవహర్, మెడికల్ ఆఫీసర్ కె.ప్రసన్న పేర్కొన్నారు. గురువారం ఫార్మసీ విభాగం ఉద్యోగులకు , అధ్యాపక బృందానికి విద్యార్థులకు పలు రకాల ఆసనాలు వేయించి వాటి శిక్షణకు సూచనలు అందజేసారు. ఏ ఏ ఆసనం వేస్తే ఎలాంటి ఆరోగ్య లాభాలు ఉంటాయని తెలుపుతూ యోగ పట్ల తీసుకోవాల్సిన శ్రద్ధను, చేయవలసిన సమయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి స్వర్ణలత, ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి వై .ప్రదీప్ కుమార్ , ఇతర అధ్యాపక బృందం, ఎన్ఎస్ఎస్ యూనిట్ బృందం ఆధ్వర్యంలో నిర్వహించారు.










అన్నమయ్య జిల్లా

నందలూరు, ఓబులవారిపల్లె,

రైల్వేకోడూరు, రాయచోటి అర్బన్

కడప జిల్లా

మైదుకూరు అర్బన్, జమ్మలమడుగు అర్బన్,

మైలవరం, సికెదిన్నె, కొండాపురం

ఇంటర్వ్యూ తేదిలు : 09.06.2025 నుండి 15.06.2025 వరకు

మీ పూర్తి బయోడేటాతో ఈ క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

వార్త కార్యాలయం, డోర్ నెం. 1-2237, హౌసింగ్ బోర్డు కాలని, విశ్వేశ్వరయ్య సర్కిల్ దగ్గర, రైల్వేస్టేషన్ రోడ్డు, కడప.

సెల్ నెం. 9848787289, 8919566086